


శ్రీ షిర్డీ సాయిబాబా



శ్రీ ఎక్కిరాల భరద్వాజ మాస్టర్



శ్రీ సుబ్బరామయ్య గారు



శ్రీ వెంకయ్యస్వామి



శ్రీ దర్గాస్వామి

# శ్రమతో సేవ – సేవతో కైవల్యం మాసపత్రిక


వ్యవస్థాపకులు: శ్రీ సాయి మాస్టర్ సేవా ట్రస్ట్

ఎడిటర్: గొర్తి సాయి సుబ్రహ్మణ్యం

నేపథ్యం: కర్మసుకౌశలం –బావ శుద్ధి

సంపుటి: 02 సంచిక : 4

24-October-2018


శ్రీ సుబ్బరామయ్య సార్ జీవిత విధానం ద్వారా బోధించిన "శ్రమతో సేవ – సేవతో కైవల్యం" ను అనుసరించి మా జన్మలు ధన్యము గావించుటకు ఈ మాసపత్రికను ప్రారంభిస్తున్నాము. శ్రీ సుబ్బరామయ్య సార్ మనకందించిన అనుభవాలను, సాంగత్య స్మృతులను, సార్ ఆచరించి వాచా బోధించిన అమూల్య విషయాలను స్మరించుకొనుటకు, మహాత్ములు భోదించిన సత్సంగ, సద్గ్రంధ పఠనలకు ప్రేరణగా ఈ మా చిన్న సేవ.

**గమనిక** : ఎవరైనా ఈ e-magazine లో తమ వ్యాసాలను, అనుభవాలను పంచుకోదలిచినవారు saimaster.sevatrust@gmail.com కు e-mail చేయగలరు

**శ్రీ సుబ్బరామయ్య సార్ ప్రవచనం**

https://drive.google.com/file/d/0Bz7YAOL2Di-HeVM3VmJYLUFGRGN4SVdiRUotMkh3cmtBY0Zv/view?usp=sharing

సార్ ఈ speech లో క్రొత్తవి తగిలించుకోకుండా కర్మ సుకోసుకౌసలం గా చేసే మెలుకువ, అల్లా మాలిక్ అన్న విశ్వాసం ఆచరణలో ఉండటం దానికి ఎలా సహాకరిస్తుందో తెలుపుతున్నారు.

https://drive.google.com/file/d/0Bz7YAOL2Di-HLTVFdE1PdlIDRTMyNDZKeXFUVnJzc0JLck1v/view?usp=sharing

నిష్కామకర్మ భావసుద్ధికి ఎలా సహాకరిస్తుందో, ఎరుకతో గురువు పై ఆధారపడి ఎలా పని (కర్మ) చేయాలో వివరిస్తున్నారు.


**యోగస్థ: కురు కర్మాణి సంఘం త్యఖ్య ధనుంజయ – సిధ్యా సిధ్య సమో భూత్వ సమత్వం యోగ ఉచ్యతే**

## కర్మ సుకౌశలం

శ్రీ మాష్టారు, సార్ ఆచరణలతో కర్మసుకౌశలం ఎలా ఆచరించాత్మక భోధ చేసారో మనం ఇచ్చట కొద్దిగా స్మరించుకొందాము.

శ్రీ మాష్టారు భోధామృతంలో ని వివరణ మనం చేసే పనిని భగవంతుడు స్వీకరించాలంటే క్షణ్ణంగా నిర్వర్తించడమే కాక వారి స్మరణలోనూ సమర్పణ బుద్ధితోనూ చేయాలని. శ్రీ సార్ కూడా ఇంచు మించు ప్రతి ఒక్కరి కీ కాలకృత్యాలు తీర్చుకొనేటప్పుడు, అన్నం తినేటప్పుడు, ఆఫీసు పని ప్రారంభం, మధ్యలలో, ప్రాయాణంలో సమయం చిక్కినప్పుడల్లా నామస్మరణ లేదా ఇంకా ముఖ్యంగా గురు స్మరణ చేయమని అది ప్రాధమిక పాఠంగానూ చాలా ఉత్తమ సౌలభ్య సాధనగా చెప్పేవారు. సార్ లెటర్ లలో గురుస్మరణ యాంత్రికం కాకుండా చేయటం ఎలానో వివరించారు. అయితే ఇలా ప్రతి పని భగవంతుని సేవగా, సమర్పణ బుద్ధితో సంతోషం- ఉత్సాహంగా, స్మరణతో చేయుటకు మనకు అడ్డుపడేవి ఏమిటి? (ఇచ్చట ఉటంకించిన) శ్రీ సార్ మాష్టారి సంవాదంలో కశసుకౌశలం- భావసుద్ధి పరమాత్మను చేరే రధ చక్రాల ని తెలపటమే కాక అలా కర్మ సుకౌశలంగా చేయుటకు ఆటంకాలు మనంలోని ఇష్టా, ఇష్టాలు – లేదా రాగద్వేషాలనీ, వీని వల్ల, ఆశ వల్ల నిరంతరం చేసే ఆలోచనలే వర్తమానంలో మన పనిని భగవత్ సేవగా చేయనీయటం లేదని అలానే అల్లామాలిక్ అన్న గుర్తింపు లేక (కర్తత్వం) "నేను చేస్తేనే అవుతుంది" అన్న (దుర)భిప్రాయం మనలను పని యెక్క ఫలితానికి బాగా చలింప జేసి, భగవత్ సమర్పణగా దానిని నిలువనీయటం లేదని తెలుపుతాయి.


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ ఎక్కిరాల భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

అంతేగాక వీటికి సరిదిద్దు కొనుటకు బావ సుద్ధి - కర్మసుకౌశలం అలవరుకొనుటకు సుచనగా మనకు అవసరమైన అవగాహనను, చేసే ప్రతి పని ఆహార సముపార్జనలో భాగం అని, ఆహారం మనలో భగవంతుడే స్వీకరిస్తున్నారని కాబట్టి ఇట్టి గుర్తు, స్మరణ తో చేయాలని తెలపడమే కాక దానికి live at the present movement మరియు త్రికరణ సుద్ధి, క్రొత్తవి తగిలించుకో కుండా ఉండాలన్న ధృడ ప్రయత్నం అవసారమని తెలుపుతారు. ఇలా అభ్యసించి ఆచరించి చూపిన శ్రీ సార్ మరియు మాష్టారి జివిత సంఘటనలను కొన్నిటిని ఇచ్చట పరిశీలిద్దాము.

శ్రీ భరద్వాజ మాష్టారు నామస్మరణ అంటే యాంత్రికంగా చేసేది కాదని సరైన అవగాహనతో భగవంతుని కర్తవ్యాన్ని, మన కర్తవ్యాన్ని గుర్తించి నిర్వహించడమన్న భోధ వారి జివితంలో ప్రతి అంశంలో కనబడుతుంది. శ్రీ మాష్టారు ప్రతి మహాత్ముని వద్దకు వెళ్ళేటప్పుడు, అచ్చట ఉన్నప్పుడు, వచ్చేటప్పుడు " నేను దర్శించిన మహాత్ములలో " వ్రాసిన మాష్టారి భావాలు వీనిని చక్కగా ప్రతిబింబిస్తాయి. మాష్టారి జీవన సంఘటనలు మరింత వివరణగా కనిపిస్తాయి.


ఒక రోజు దామోదర్ విషయంలో పంచాయితీ పెట్టి అవగాహన లేని వారు ఎన్నో మాటలన్నా వారికి చెప్పవలసినవి మాత్రం చెప్పి వచ్చారు. మాష్టారి భక్తులే ఇరుపక్షాలుగా అభిప్రాయం కల్గి వారికి బుద్ధిచెప్పాలని ఒకరు, మనం ఇచ్చట ఉంటే గొడవ ఉదృత మౌతుందని ఒకరు  అందరూ ఎంతో tension లో చర్చించు కొంటుంటే  మాష్టారు నిశ్చలంగా  నిద్రపోవటం వారికే చెల్లింది. క్రొత్తవి తగిలిమ్చుకోకుండా ఉండటము ఎలానో ఆచరనాత్మక బోధ.

మాష్టారు విద్యా నగర్ లో ఉండగా జరిగిన అల జడులు open enquiries, భక్తులలో వివిధ పక్షాల భావ వ్యత్యాసాలు, మాష్టారి ఆలోచనలను, ధర్మాచరణను ఏమాత్రం ప్రభావితం చేయకుండటం ఆశ్చర్యం. ఉదా నెల రోజుల పాటు కత్తి పట్టుకొచ్చిన ధనుంజయ్ పై ఏ మాత్రం క్రోధ భావం లేక అతనిని పలకరించటం, అలానే అతనే పశ్చాత్తాపడి, క్షమార్పణ అడిగినా “నువ్వేమి చేసావు ? అంతా చేసేది ఆయనే” అన్న భావం నిలవడం శ్రీ మాష్టారికి " అల్లామాలిక్ " పై గల అనుభవం విశ్వాసం తెలుపుతున్నాయి. ఆ విశ్వాసంతో, బాబా  ప్రసాదించిన అనుభవాలతో రాగద్వేషాలనూ (false) కర్తృత్వాలను ఎంతగా కడిగేసుకున్నారో తెలుపుతాయి.

అలానే శ్రీ మాష్టారి జీవితంలో జరిగిన ఎన్నో అనూహ్యామార్పులకు (ఉదా ! విద్యా నగర్ లో నుండి ఒంగోలు నివాసం మార్పు, అమ్మగారి అనారోగ్యం,ఆర్దిక పరిస్థితి మొ ||న)  ఏమాత్రం చలించక సాయి సేవ ఎంతో హృదయ పూర్వకంగాను అద్బుత సామర్ధ్యంతో చేయటం మాష్టారు ఆశను, ఇష్టా-ఇష్టాను నశింప జేసుకొన్న వైనం తెలుపుతుంది.

శ్రీ సార్ కు మాష్టారు, స్వామిల సాంగత్యం లభించాక ఏ మహాత్ముల దగ్గరికి వెళేటప్పుడైనా ఎరుకతో నామస్మరణ చేయటం ఆ మహాత్ముల విశేష అనుగ్రహం సార్ కు కలిగిన అనుభవాలను మనం శ్రీ మాష్టారి భోధామృతంలో చూడవచ్చు. అలానే స్వామి కి  ఇడ్లీలు నామస్మరణతో చేసి సమర్పించటం, రామిరెడ్డి తాత గారికి సమర్పించినవి ఆతృతగా తినడం మహాత్ముల అనుగ్రహానికి భావసుద్ది కి, మన పని లేదా సేవ వారు స్వీకరించాలంటే కూడా శ్రద్ధ తో కూడిన  స్మరణ ఎంత అవసరమో తెలుపుతున్నాయి. ఇది సహజశిద్ధం కావటమే కర్మ సుకౌసలనికి మార్గమని సార్ మాష్టర్ల సంవాదం తెలుపుతుంది.


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ ఎక్కిరాల భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

శ్రీ సార్ సాధించిన భావసుద్ధి వల్లనే సార్ కు స్వామి అనుభవం ప్రసాదించి, తన సన్నిధి కూడా ప్రసాదింప జేసారు. సార్ ఉద్యోగధర్మ నిర్వహణ భగవత్ సేవగా చేసేవారు అన్న నిదర్శనంగా సార్ వాలంటరీ retairment అనంతరం కూడా పిల్లల exams వరకు తన స్వంత డబ్బుతో వెళ్ళి జీతం లేకుండా పాఠాలు చెప్పటం, దానికి స్వామి కృపగా ఆ సంవత్సరం ఆ స్కూల్ (సార్ సబ్జక్ట్ 100%) అందరు పాస్ కావటం జరిగింది. సార్ స్వామి సన్నిధికి వచ్చాక వారి మనస్తత్వం గిట్టని వారు చంపుతానని బెదిరించినా నిశ్చింతగా ఉండడం స్వామి కర్తవ్యంపై విశ్వాసం తెలుప గా స్వామి సమాధిలో అన్ని పనులూ రాత్రి 12-1 గం || వరకు చేసి కూడా స్వామి ఆశ్రమ స్థానం తనకే ఉండాలని ప్రాకులాడ కుండటం భగవదర్పణ బుద్ధితో స్వామి సేవగా సార్ చేసే కర్మసుకౌశలాన్ని తెలుపుతుంది.

సార్ జీవితంలో కూడా ఎన్నో అనూహ్య సంఘటనలు శేషయ్యకు చదువు రాకుండటం, విపరీత ఆయాసం, మొదట్లో గొలడమూడి లో సహకారం లేకుండట, కాలు విరగటం, చివరి సం|| లు మంచం లో ఉండవలసి రావటం వచ్చినా సార్ విశ్వాసం లో కాని, మానసిక స్థితిలోగాని ఆచరణలో కానీ, నియమ పాలనలో గానీ ఎట్టి మార్పు లేకుండటం సార్ కు " అల్లా మాలిక్ " పై గల విశ్వాసాన్ని తెలుపుతున్నాయి.

శ్రీ సార్ గొలగమూడి లో నివాసం, ఆహార నియమం కానీ, ఎంత కఠినమైనా ఆచరిస్తూ శరీరం మనస్సు సంసిద్ధం చేసుకొని స్వామీ పూజా సమయంలో త్రికరణసుద్ధిగా హృదయపూర్వక సేవగా చేయుటకు, ఆచరణలో మనం ఎలా ఉంటే మన ప్రతి పనిని గురు సేవగా చేయాలో చూపారు.

ఆరతి సమయంలో భావం పై మనసు నిలిపి మధ్యలో మనసు వేరే పని మీద కు వెళ్ళకుండా సార్ చేసే అభ్యాసం ద్వారా ఎలా live in the present movement ఆచరణ ఉండాలో తెలిపారు. అలా ఆచరిస్తే ఎంతటి అద్భుత స్థితి కల్గుతుందో, స్వామి ని ఆశ్రయించిన వారికి - సార్ ద్వారా కల్గిన దివ్యానుభవాలు తెలుపుతాయి. సార్ ఇష్టా ఇష్టాలను ఎంతగా గురు పరం చేసారో ఇంచుమించు ప్రతి sai master seva trust activity లో ప్రతిబింబించేది. స్థలం కొనుటకు చీటీలు పెట్టడం, ఇతరులను (వారు తనను గురువుగా భావిస్తున్నా ) సలహా అడిగి అందరి ద్వారా స్వామి అభిమతం గా చేయటం, మనకు ఇష్టా ఇష్టాలు కడిగి వేసుకోనుటకు స్వామి పై ఆధారపడే ఆచరణాత్మక సూచనలు. అలానే చేసిన కొన్ని కార్యాలలో ఎందరో విమర్శించినా, స్వామి ఇలా జరిపించారన్న విశ్వాసంతో, విమర్శించిన వారిపై తిరిగి విమర్శ లేకుండా జీవించటం మనకు " క్రొత్తవి తగిలించు కోకుండే" అభ్యాసం ఎలా ఉండాలో, భగవత్ సమర్పణ గా పని చేయటం ఎలానో తెలుపుతాయి. తను చివరి వరకూ స్వామి సేవలో గడిపినా చివరి రోజుల్లో ఆరోగ్యం సహకరించనప్పుడు, మనస్సు స్వామి పై నిలిపి తృప్తిగా నియమ పాలన నుండి పైదొలగక జీవించటం సార్ కే చెల్లింది. అట్టి విశ్వాసం, భావసుద్ధి, ఆచరణ మనకు ప్రసాదించమని ప్రార్థిద్దాం.

## దివ్య బోధ

# కర్మసుకౌశలం

అవి నేను గీతోపన్యాసాలకెళ్ళే రోజులు. ఒకరోజు మాస్టరుగారు కర్మసు కౌశలమంటే ఏమిటి? అని అడిగారు. పనిచేయడంలో నేర్పరితనం చూపించమని అర్థం చెప్పాను. అప్పుడు మాస్టర్‌గారు చెప్పారు :

మాస్టర్ : ఆడవాళ్ళు అంట్లుతోముకుంటారు ఎందుకు?

నేను : వంట చేసేందుకే గదా సార్!

మాస్టర్ : ఆ వంట చేసి ఎవరికి పెడతారు?

నేను : అత్త, మామ, భర్త, పిల్లలు.

మాస్టర్ : నిజమే, వారు అన్నం పెట్టేది వారి ఆకలికా లేక వారి శరీరాలకా?

నేను : వారి ఆకలికే సార్.

మాస్టరు : 'అహం వైశ్వానరో భూత్వా' అన్న శ్లోకంలో ఏమి చెప్పబడింది?

నేను : జీవుల ఆకలిరూపంలో నేనుండి వారు తిను నాలుగురకాలైన ఆహారాన్ని జీర్ణము చేస్తున్నాను అన్నారు.

మాస్టర్ : వారు వంటచేసేది ఆకలిరూపంలో నున్న పరమాత్మను తృప్తి పరచడానికే అన్నభావం వారికేనాడైనా ఉందా? అలా కలిగి ఉండడాన్నే భావశుద్ధి అన్నారు. అప్పుడు అదే కర్మసుకౌశలం అవుతుంది. ఎప్పుడో గిన్నెకు పసుపు పూసి కుంకుమ పెట్టి పొంగలిచేస్తేనే దైవానికి నివేదించినట్లుగా భావిస్తారు. నిత్యం వారు చేసే వంట ఆకలిరూపంలోని పరమాత్మ సేవకే అనే

భావన ఉంటే అది కర్మసుకౌశలం అవుతుంది. మరి వ్యవసాయదారులు పండించేది ఎందుకు?

నేను : ట్రాక్టర్లుకొని, ఇంక రెండెకరాలు కొని, మిద్దెలు మేడలు కట్టుకోవడానికి గదా సార్!

మాస్టరు : అవన్నీ నిజమే! వారు పండించేోడ్డి ఎన్నిజీవుల ఆకలి తీరుస్తుంది. కాకులు, పిల్లులు, కుక్కలు, సూక్ష్మజీవులు, మనుషులు ఇలా ఎందరి ఆకలినో వారి పంట తీరుస్తుంది. వారి సేవద్వారా వారు ఆయా జీవులలోని ఆకలి రూపంలోని పరమాత్మనే సేవిస్తున్నామన్న భావం వారికుండడమే కర్మసుకౌశలం అన్నారు. మరి నీవేమి చేస్తావు?

నేను : నేనేమి చేసేది మీకు తెలుసుగదా సార్.

మాస్టర్ : నీవు టీచర్‌వని నాకు తెలుసు. హైస్కూళ్లో free education ఎందుకు పెట్టారు?

నేను : అందరూ చదువుకోమంటే ఓటుహక్కు చక్కగా వినియోగిస్తారని.

మాస్టర్ : సెకండరీ విద్య ఆశయాలేమిటి?


నేను : To mould the future citizens of India. (భావిభారత పౌరులను తయారుచేయడం.)

మాస్టర్ : నీవు తయారుచేయగలవా?

నేను : నా విద్యార్థులందరూ బీడీలు త్రాగుతూ ఎందుకూ కొరగాకుండా తయారవుతున్నారు సార్?

మాస్టర్ : ఒక్క పనిచేస్తే నీవుకూడా సత్పౌరులను తయారుచేయ గలుగుతావు. అప్పుడు నీవు చేసే పనికూడా కర్మ సుకౌశలమే అవుతుంది. ఎలాగంటే నీవు గట్టిగా వారికి సాయిని పట్టివ్వు. సాయి వారిని సత్పౌరులుగా తీర్చిదిద్దుతారు.


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ ఎక్కిరాల భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

నేను : వారికి సాయిని నేనెలా గట్టిగా పట్టివ్వగలను సార్?

మాస్టర్ : ఏమీలేదు, ముందు నీవు గట్టిగా బాబాయందు విశ్వాసం గలిగి ఉండాలి. బాబా పిలిస్తే పలుకుతాడు అనే నమ్మకం నీకుండాలి. అప్పుడు నీవు గట్టిగా విద్యార్థులకు చెప్పగలుగుతావు. బాబా యందు నీకే నమ్మకంలేకుంటే నీవు గట్టిగా వారికెలా చెపుతావు? నీవెప్పుడైనా బాబాను పిలిచావా?

నేను : నేను పిలిస్తే ఆయన పలుకుతాడా సార్?


మాస్టరు :- పిలిస్తే పలికేందుకు ఆయన బద్ధకంకణుడై కూర్చొని ఉన్నాడు. పిలచేవారే లేరు. నీవు ఒకమారు పిలిచిచూడు. పలుకుతాడు.

నేను : నాలాంటి వారికి పలుకుతారా సార్.

మాస్టర్ : అరే, మళ్ళీ అలాగే చెపుతావు! పిలిచిచూడు తెలుస్తుంది. నీకు అనుభవం కలిగాక విద్యార్థులకు challengingగా చెప్పు. ఏమాత్రం సందు వుండకూడదు సుమా!

వెంటనే నేను బాబాను పిలువకున్నా తర్వాత నాకు పిలువవలసిన పరిస్థితి రావడం, ఒకసారికాదు, ఆరు ఏడుసార్లు పిలిస్తే వారు పలకడం, ఇక విద్యార్థులకు challengingగా చెప్పడం - నేనొక పిచ్చివాడుగా మారడం జరిగిపోయింది. కర్మసుకౌశలం అంటే ఏమిటో అలా ఆయన బోధించారు.


మనం స్నానం చేస్తున్నప్పుడు ఈ నీళ్ళురూపంలో నీవే నన్ను శుభ్రం చేస్తున్నావు ప్రభూ! అసలీ శరీరంలో నీవుండబట్టే స్నానం చేస్తున్నాను. లేకుంటే ఈ శరీరం బూడిదయ్యేదే గదా? అని తలంచు. మనం వెళ్ళే దోవలో ముల్లు తీసిపారేస్తున్నామనుకో - ఈ ముల్లు నాకుగాని, ఇతరులకు గాని గ్రుచ్చుకుంటే ఆబాధ నీకే గదా సాయినాథా! అని స్మరించు. ప్రతివిషయానికి మరచిపోకుండా ఆపనితో వారినే link చేయి. పనులన్నీ నీవే చేస్తున్నావు. నీకొరకే చేస్తున్నాను. కానీ వాటిని చేయడంలో కౌశలముంది. ఆ కౌశలమే సాయికి link చేయడం. ప్రతిపనికీ వారిని స్మరించడం చిన్నగా అలవాటు చేయాలి. అలా చేస్తూపోతే ధ్యానబాహ్యమైన క్షణమే ఉండదు. నిరంతరం సాయి సేవచేయడమవుతుంది. ఆదే భావశుద్ధి - క్రమముక్తి అవుతుంది.



శ్రీ మాస్టరుగారు పై ఉదాహరణలు మాత్రమే ఇచ్చారుగాని మిగిలిన అన్నీ మనకై మనమే భావించుకోవాలి. మనం ఎన్నోమార్లు అన్నం తింటున్నాము, కాఫీ, టీ, ఫలహారాలు చేస్తున్నాము. మిత్రులకు పెడుతున్నాము. బాబాగారి కార్యక్రమాలని అన్నదానం - నారాయణసేవ అని కరపత్రాలు వేయిస్తున్నాము. 'ఆకలిరూపంలో వచ్చిన నీకు ఈ అన్నం టిఫిన్, టీ, కాఫీ ఇచ్చి సంతృప్తి పరుస్తున్నాను తండ్రీ' అని కనీసం మనం తినేటప్పుడైనా సాయి నాథుని (శ్రీకృష్ణుని) స్మరిస్తున్నామా? ఏమో స్వామీ! నేనెప్పుడూ అలా అనుకోను. నా పొట్టకు తినడం, స్నేహితులు బంధువులతో కలసి కబుర్లు చెప్పుకుంటూ కేరింతలు కొడుతూ తినడమేగాని ఆకలి రూపంలో ఉన్న శ్రీసాయిని తలచడంలేదు. కనీసం ఆకలిని సంతృప్తిపరచే సమయంలోనైనా ఆపరమాత్మను స్మరించే బుద్ధి కుశలత ప్రసాదించమని శ్రీ మాస్టరుగారి పాదాలకు ప్రణమిల్లుచున్నాను. కనీసం ఆ టైంలోనైనా త్రికరణశుద్ధిగా నామ జపంచేసే భాగ్యం ఈ మందభాగ్యునకిమ్మని మరీమరీ వేడుకొనుచున్నాను. పై పనులన్నీ ''నీ సేవలే అగుగాక'' అని ఎన్నిమార్లు ఉదయ ప్రార్థనచేసినా డాక్టరు వ్రాసిచ్చిన మందుల చీటీ వల్లెవేసే వాణ్ణయ్యానుగాని మందు తిని పథ్యముండని నాకు భవరోగమెలా కుదురుతుంది ప్రభూ!

భావశుద్ధి, కర్మసుకౌశలం – ఈ రెండు పదాలు మానవజాతిని పరమాత్మని సన్నిధికి చేర్చగల రెండు రథచక్రాలవంటివి. 'పసద్ధి చేసుకుంటే (సరిగా మలచుకుంటే) రెండక్షరాలు చాలయ్యా' అని శ్రీ వెంకయ్యస్వామివారు తెలిపిచ్చారు. ఈరెండూ ఆచరించే సామర్థ్యమే మనకు అవసరం. అట్టి సామర్థ్యం మనకు లేకపోవుటకు కారణం మన పుణ్యం చాలలేదన్నమాట. అందుకే మాస్టరుగారు ఎక్కువమందికి బాబాకు పూజ చేయమని చెప్పేవారు. ''దేవ, ద్విజ, గురు, ప్రాజ్ఞపూజనం'' అన్న భగవద్గీతా శ్లోకం కూడా ఇదే చెపుతుంది. పారాయణ, ధ్యానము, నామస్మరణ ఇవన్నీకూడా ఒక విధమైన పూజలే. శరీరంతో చేసే భౌతికపూజతో పాటు వాచక, మానసిక పూజలే ఈ పారాయణ, ధ్యాన, నామస్మరణలు. గనుక మొదటి మెట్టెక్కితే తర్వాత మెట్లు సాయినాథులే ఎక్కిస్తారు! అయితే దేవ, ద్విజ, గురు, ప్రాజ్ఞపూజనమే సాధన గమ్యమని తలచడం పొరపాటు.




ఆ విశ్వచైతన్యమే పరమాత్మ, ఆదే శ్రీ సాయి, శ్రీ వెంకయ్య స్వాములవారిలాంటి మహనీయుల రూపం దాల్చింది. అన్నిప్రాణులలోని ఆకలి నేనే అన్నారు కృష్ణపరమాత్మ. దానినే బాబా మరొక విధంగా చెప్పారు. ''ఆకలిగొన్న ఏప్రాణికి పెట్టినా నాకు పెట్టినట్లే'' అన్నారు. అంటే ఆ పరమాత్మకు అన్నం, టిఫిన్ పెడుతూ కాఫీ ఇస్తూ, టీ త్రాగిస్తూ (వీటిని మూడుపూటలా మనం స్వీకరించడమే) ఆ సమయంలోనైనా మనం బాబాను స్మరిస్తున్నామా? ఏవేవో ఆలోచనలు, కీచులాటలు, కసురుకోవడాలతో తింటున్నాము. అంటే ఆకలిరూపంలోనున్న పరమాత్మకు పెడుతూ కూడ అలా చేస్తున్నామన్నమాట! అందుకే మాస్టరుగారు అది అపచారమంటారు.

అలా పెడితే నిజంగా వారు సంతసించి మనల నాశీర్వదిస్తారా? స్వీకరిస్తారా? అలా పెడితే పరమాత్మకు కాదు అది చెందేది. అది అహంకార యుతమైన ఈ శరీరానికే చెందుతుంది. అందుకే శ్రీ వెంకయ్యస్వామివారు త్రికరణ శుద్ధిగా నామస్మరణలేకుండా నేను ఇడ్లీలు తీసుకుపోతే తాకనుగూడా నిరాకరించారు. త్రికరణశుద్ధిగా నామజపంచేసి ఇడ్లీలు తీసుకుపోతే అప్పుడే హోటల్ ఇడ్లీలు తిని ఉంటేకూడా నేను తీసుకుపోయిన ఇడ్లీలు సంతోషంగా తిన్నారు. గనుక మనం తినే అన్నం వగైరాలు భగవదర్పితం అవాలంటే కనీసం తినేటప్పుడు, త్రాగేటప్పుడైనా త్రికరణశుద్ధిగా నామజపం చేయడం ఎంతో ముఖ్యం. అలాచేయలేక మన మనస్సు పరుగెత్తుతెళ్తుంటే, మనసును స్థిరం చేయమని హృదయపూర్వకంగా బాబాను ప్రార్థించి నివేదించాలి.

ఈ విధంగా నామం చేసేందుకు 'వర్తమానంలో నివసించు' 'live in the present' అనేది చక్కని సలహా. ఈ సలహాను ఆచరించలేకున్నామంటే - మన ఆలోచనలు వేటిమీద పోతున్నాయో ఆ పనులన్నీ బాబాకాదు మనమే చేస్తున్నామన్న అజ్ఞానభావమే కారణం. అంటే నేను కర్తను అనే భావం మనకు తెలియకుండానే మనలో పేరుకుంటుంది. ఆ భావం సంపూర్ణంగా పోవడమే అనన్య శరణాగతి. అట్టి అహంకారం మన హృదయాలనుండి సమూలంగా తొలగించాలంటే సాయినాథుని త్రికరణ శుద్ధిగా, కేవల శ్రద్ధతో ప్రార్థన చేయడమొక్కటే మన కర్తవ్యం.


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ ఎక్కిరాల భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

పట్టువీడని విక్రమార్కునివలె వాచాశూరత్వంమాని క్రియా శూరత్వం చూపమని మాస్టరుగారన్నమాట నిలబెట్టాలని శ్రద్ధతో మాత్రమే కాకుండా కేవలశ్రద్ధతో చేస్తుంటే తప్పక ఏనాటికైన రైలుపట్టాలమీదనే మన బండి పోవడం జరుగుతుంది. మన ఇంజనుకు రిపేరువచ్చినా సాయినాథుడనే మరొక బండి మన బండిని గమ్యం చేర్చడం తథ్యం. బురదలో బండి కూరుకుపోతే బండి ఒడ్డుకు తేవాలన్న తపనతో పంచె ఎగసికట్టి చమటలు పట్టేటట్లు శ్రమపడేవానిలాగా మన శక్తినంతా ఉపయోగించి ఆధ్యాత్మిక రంగంలో పని చేయడమొక్కటే కావాలి అంటారు మాష్టారు. అట్టి సద్బుద్ధిని, కార్యశూరత్వాన్ని ప్రసాదించమని నేను త్రికరణశుద్ధిగా వారిపాదాలకు ప్రణమిల్లి అర్థిస్తున్నాను.

## క్రొత్తవి తగిలించుకోవద్దు

క్రొత్తవి తగిలించుకోవద్దు. పాతవాటి విషయం బాబాకు వదలి వేయండి. వాటిని దగ్ధమొనర్చడమా, లేక ఆ బొమ్మలు ఫిలింనుండి తుడిచేసి క్రొత్తవి వ్రాయడమా, లేక కొండంతను గోరంతగా అనుభవింప జేయడమా, లేక స్వప్నాలలో అనుభవింపజేయడమా, లేక భవిష్యత్తులోని మరొక రోజుకు మార్చడమా అన్నది బాబాగారి బాధ్యత. బాబాగారికి పగ్గాలప్పగించడం మన బాధ్యత. కర్తవ్యం. ''క్రొత్తవి తగిలించుకోకుండా ఉండడం ఎలాసార్?'' అన్నారు మరొక శ్రోత. అందుకు మాస్టరుగారు, 'ఈక్షణంలో నివసించడం అభ్యసించాలి. అంటే past and future తలంపులు మానడం. దీన్నే గీతలో ''ఉదాసీనో గతవ్యథః సర్వారంభపరిత్యాగీ యోమద్భక్తస్సమే ప్రియః'' అన్నారు. గతాన్ని గూర్చి ఉదాసీన భావం వహించు, భవిష్యత్తులో ప్లానుప్రకారం ఏదో చేయాలనే విషయం ఆలోచించకు. నిజానికి మన ఆలోచనాస్రవంతి అంతా ఈ రెండంశాలుగానే ఉంటుంది. ఇది మీకు చక్కగా అవగాహన కావాలంటే ఒకవారం డైరీ వ్రాయండి తెలుస్తుంది. వ్రాయడం ఎలా - ఏ ఆలోచనలు లేకుండా కేవలం బాబా చరిత్ర, బాబా రూపం వరకే పరిమితంగా ఆలోచనలు వుండాలని కూర్చోండి. అప్పుడు మీకొచ్చే ఆలోచనలన్నీ డైరీలో వ్రాస్తూ తిరిగి బాబా చరిత్ర, రూపాలమీద లగ్నం చేస్తూ ఇలా రోజూ ఒక అరగంట లేక ఒకగంట డైరీ వ్రాస్తుంటే మనకు దేనిమీద ఎక్కువ అభిరుచి కలిగి ఎలాంటి ఆలోచనలు వస్తున్నాయో తెలుస్తుంది.

మనతో కొందరు కలసి మాట్లాడి వెళ్ళారు. మన కర్మానుసారం వారితో కలిపారు బాబా. వారితో సంభాషణ జరిగింది. వారు వెళ్ళాక ఆ సన్నివేశాన్ని మూడువిధాలుగా నెమరు వేయవచ్చు. 1. ఆ వచ్చినవారు మంచివారని ఒక భావన. ఇది రాగమునకు సంబంధించినది. 2. వారు చెడ్డవారనే భావన. ఇది ద్వేషమునకు సంబంధించినది. ఇవి రెండూ పనికిరానివే. వీటినుండి విడివడాలి. 3. బాబా! నా ప్రారబ్దానుసారం ఈ సన్నివేశాన్ని ఏర్పరచావు. అని మన ఆలోచనలు బాబామీద లగ్నం చేయాలి. అంతకుమించి మనమేమి ఆలోచించినా భవిష్యత్తుకు విత్తనాలు నాటడమే అవుతుంది. మన భవిష్యత్ ఫిల్మ్‌ను మనమే తయారుచేసుకుంటున్నవార మవుతాము. నీ తీరిక సమయాన్ని పనిలో లగ్నం చెయ్యి. ఆలోచనలేకుండా ఇల్లు సర్దు, గుడ్డలు కుట్టు, ఉతుకు, ఇలా ఏదైనా చేయి. ఇతర ఆలోచన లేకుండా ఉండడం ముఖ్యం.

క్రొత్త ఋణానుబంధాలు తగిలించుకోకుండా ఉండడం ఎలాగు? పైన వ్రాసినది ఒక ఉదాహరణ మాత్రమే. నిత్యం, అనుక్షణం అందరికీ ఇంటిలోను మిత్రులతోను, బంధువులతోను మెలగడంలో క్రొత్త క్రొత్త ఋణాను బంధాలు తగులుకొంటూనే ఉన్నాయి. ఆ విధంగా మనం ఋణాను బంధాలలో తగుల్కోకుండా ఉండాలంటే - 'రాగ, ద్వేష వియుక్తైస్తు' అనే శ్లోకంలో చెప్పినట్లు చేయాలి. రాగ, ద్వేషాలు, అభిమానము, మమకారము వగైరా లేకుండా మాస్టరుగారిలా జీవించాలి. ''నేనొకరితో గంటల తరబడి మాట్లాడవచ్చు, మరియొకరితో మాట్లాడకపోవచ్చు, నాకెవరిపైనా ద్వేషం లేదు, మమకారంలేదు. నా అంతరంగ మెలాంటిదో ఎవ్వరూ తెలుసుకోలేరు'' అంటారాయన. అలా జీవించగల్గడమే కర్మసుకౌశలం.

''వీళ్ళంతా జన్మజన్మలుగా ఋణాను బంధాన్ననుసరించి కలుస్తున్నారు. వీళ్ళందరికీ ఒక్కరూపాయి బాకీ ఉన్నచోట రెండురూపాయలుగా ఆ బాకీలు తీర్చాలి. బాబాగారన్నట్లు 'ఋణానుబంధాన్ని విశ్వసించు, ఏ ప్రాణిని తోలెయ్యవద్దు.' అంటే మమకారంలో కూడా చిక్కుకోవద్దు అని కూడా భావం. 'త్వమేవ మాతాచ, పితాత్వమేవ' అన్న శ్లోకం ప్రకారం వాళ్ళందరి రూపాలలో ఉండేది శ్రీ సాయినాథుడేనని శ్రద్ధాభక్తులతో సేవించి

ఋణ విముక్తులవడమే కావలసింది అని తెలుసుకొని వారితో మెలగాలి. అంతేగాని ఆ శ్లోకం పాడడం మాత్రమే చాలదు'' అంటారు మాస్టారు. ''మనకేవి రావాలో అవి వచ్చి తీరుతాయి. రానివి ఎంత ప్రయత్నించినా రావు'' అంటారు శ్రీరమణ మహర్షిగారు. ఇది చక్కగా వంటబడితే ఇక రాగద్వేషాలకు అవకాశమే లేదు. అది పోగొట్టావు, ఇది పోగొట్టావు, చెప్పినమాట వినవు అని మనభావాలు మనవారిపై తీవ్రంగా ఏర్పడినప్పుడు మనకు తెలియకుండానే వారిపై మన అంతరంగంలో ద్వేషమేర్పడుతుంది. మనవాళ్ళు గొప్పవాళ్ళు కావాలి అని ఆశించినపుడు మమకారం ఏర్పడుతుంది. అదే ఆశ - అది పోతేగాని అంతా పోదంటారు శ్రీవెంకయ్యస్వామివారు. దీన్నే మరొక విధంగా చెపితే ఇష్టం, అయిష్టం అవుతుంది. అనుక్షణం కేవల శ్రద్ధతో మనం చేసే ప్రతిపని కూడా సాయినాథుడు మనకిస్తానన్న ఉత్తమోత్తమ స్థితి చేరేందుకొక మెట్టేనని గుర్తిస్తూ, ఇష్టం, అయిష్టం లేకుండా, వివేక వైరాగ్యాలతో జీవించడం అలవాటు పడాలి. అంతేగాని పటాలను పూజించడం, హారతులివ్వడంతోటే మనం సాయి మాస్టర్ చెప్పినదంతా ఆచరించామనుకుంటే అది భ్రమ మాత్రమే. మనసును పనిలో నిమగ్నం చెయ్యి అంటారు మాస్టారు. ఇక్కడ చాలా జాగ్రత్త అవసరం. చేతులు, కండ్లు పనిచేస్తున్నా మనసు ఆలోచనలలో ఉంటుంది. నోరు ఇంట్లోవారిని కసురుకోవడమో, నామం చెప్పడమో చేస్తుంది. ఆ పనిలో త్రికరణములు (మనస్సు, వాక్కు, శరీరము) ఏకంగా కూడి చేయడంలేదు. అలా చేసిన పని కర్మసుకౌశలంగా చేయబడలేదు గనుక ఆ పనిని బాబా స్వీకరించరు. స్వీకరించారని మనం మాత్రం అనుకుంటాము అంతే. బాబాగారి భక్తులకు అన్నవస్త్రాలకు లోటులేదు. ఎన్ని ఉన్నా ఇంకా కావాలి, సంఘంలో మన స్థానమేమైపోతుందో అని మనకు తెలియకుండానే సబ్‌కాన్షస్ లెవెల్‌లో పేరుకు పోతుంది. అదే అసలు అనర్థం. నిత్యం కొన్ని నిమిషాలైనా బాబా ముందు స్థిమితంగా కూర్చొని మనకు మానసిక అశాంతి ఎక్కడ కల్గింది? కారణమేమిటి? సాధనకు భిన్నంగా ఎక్కడ మన భావాలు, ఆచరణ దెబ్బతిన్నాయి? అని లోతుగా యోచించి, మన తప్పులకు పశ్చాత్తాపముతో పాటు ప్రాయశ్చిత్తాలు చేసుకోకుంటే మనకు క్రొత్తవి తగులుకోక తప్పవు అంటారు మాస్టారు.

## పాటోలు వెంకటేశ్వర్లు గారు కష్టాలలో ఉన్న తన కుటుంబాన్ని సార్ ఎలా ఆదుకుని రక్షించారో తెలుపుతున్నారు.

మాది నెల్లూరు. మా అమ్మ, నాన్నకు ముగ్గురు పిల్లలం. ఇద్దరు అక్కలు, నేను. నేను చివరి వాడిని. నాకు 6 సంవత్సరాలకి మా నాన్నగారు చనిపోయారు. మా అమ్మ ఎంతో కష్టపడి మా ముగ్గురిని పెంచారు. మా అమ్మమ్మ సార్ వాళ్ళ అమ్మకి పిన్ని కూతురు. అలా నాకు సుబ్బరామయ్య సార్ మామ వరుస అవుతారు. మా అమ్మ అప్పుడప్పుడు నన్ను గొలగమూడి తీసుకు వెళ్ళేది. అప్పుడు సార్ తో పరిచయం చాలా తక్కువ. నా ప్రపంచం అంతా మా అమ్మ. ఎక్కడకన్నా వెళ్ళాలన్నా ఎవరన్నా మనిషి ఉండాలి లేదా మా అమ్మ ఉండాలి. ఒక్కడినే వెళ్ళటం చాలా అరుదుగా ఉండేది.

నాకు పెళ్ళయి మొదటి పిల్లవాడు పుట్టిన తర్వాత మా అమ్మగారికి ఒంట్లో బాగోలేదు. నెల్లూరు డాక్టర్లు చెప్పినట్లు వైద్యానికి చెన్నై (అప్పట్లో మద్రాస్) కి తీసుకు వెళ్ళేవాడిని. ప్రతి పదిహేను రోజులకి చెన్నై వెళితే 50 వేల రూపాయల పరీక్షలు చేసేవారు. నేను ఒక్కడినే ఉండటం వలన అన్నీ నేను చూసుకోవాల్సి వచ్చేది అంతేగాక ఒక్కొక్క సారి నిద్ర ఉండేది కాదు (కొన్ని కారణాల వల్ల నా అక్కల నుండి ఏ మాత్రం సహాయం అందేది కాదు. మా అమ్మకి, నా భార్య మధ్య సయోధ్య లేక నా భార్య సుమారు రెండు సంవత్సరాలు మా అత్తగారింట్లో ఉన్నది. అందువలన నేను ఒక్కడినే మా అమ్మగారికి సేవ చేసేవాడిని). అలాంటి సమయంలో సార్ దగ్గరకి వారానికి ఒకసారి మా అమ్మను ఇద్దరి మనుష్యుల సహాయంతో తీసుకు వెళ్ళేవాడిని. సార్ ఒకసారి నా ముందర మా అమ్మగారి గురించి చెపుతూ “వాడికి నమ్మకముంటే గొలగమూడి తీసుకు వచ్చి ఉండమన్నారు”. మా అమ్మ ఆరోగ్య పరిస్థితి బాగా విషమించింది. మద్రాసు డాక్టర్లు కామెర్లకు బదులు టి.బి.కి మందు ఇచ్చారు. మా అమ్మకు పక్షవాతం వచ్చింది. సుమారు 10 లక్షల రూపాయల దాకా అప్పు అయ్యింది. దిక్కు తెలియక స్థితిలో నేను సార్ ని ఆశ్రయించాను.

సార్ మద్రాస్ డాక్టర్ల మందు ఆపించి, మా అమ్మకు పచ్చ కామెర్లకు నాటు వైద్యం చేయించారు. చాల కొద్ది కాలంలో (రెండు వారాల లోపు) మా అమ్మకు ఆరోగ్యం బాగుపడింది (పక్షవాతం కూడా తగ్గింది). మా అమ్మ తనంత తానే వాకర్ సహాయంతో నడుచుకుంటూ స్వామి దర్శనం చేసుకో గలిగేది. స్వామి దర్శనం అయిన తరువాత సార్ దగ్గరకి వెళ్ళేది. స్వామి అన్నశాల ప్రక్కన ఉన్న రోడ్డులో ఉన్న కట్టెల వెంకయ్య గారి ఇంట్లో అద్దెకున్నాము. రాత్రి పూట చీకటిగా ఉండటం వల్ల ఎక్కువ మంది ఉచ్చలు పోసేవారు. అలా మా అమ్మ స్వామి దర్శనానికి వెళుతుంటే చూసారు. తర్వాత రోజు మట్టి తెప్పించి ఆ ఉచ్చలు పోసినంత వరకు నా చేత వేయించి మా అమ్మ స్వామి దర్శనానికి ఇబ్బంది లేకుండా చేసారు.

ఎవరన్నా బంధువులు వచ్చి మా అమ్మను గొలగమూడి నుండి తీసుకు వెళతారని సార్ నన్ను మా బంధువులు ఎవరికీ ఎక్కడ ఉన్నానో చెప్పదన్నారు. మా అక్క వాళ్ళు, మిగిలిన బంధువులు ఎన్నోసార్లు నన్ను వెతకటానికి గొలగమూడి వస్తే ఏనాడూ మేము వారికి కనపడలేదు. అంత చిన్న గ్రామంలో ఒకరికి ఒకరం కనపడకుండా ఉండటం స్వామి కృప కాకపోతే ఏమిటి? ఒకసారి నా ఫ్రెండ్ నన్ను గొలగమూడిలో చూస్తే సార్ అతనికి దండం పెట్టి ఆ విషయం ఎవరికీ చెప్పవద్దన్నారు. అంటే స్వామి దగ్గర ఉంటే

ఆరోగ్యం బాగుపడుతుందని సార్ కి ఎంత నమ్మకమో! దాని కోసం చిన్న వయస్సులో ఉన్నవాడిని కూడా అభ్యర్థించటంలో సార్ సాధారణత్వము అర్థమౌతోంది.

కొన్ని నెలల తర్వాత మా అమ్మ పత్యం ఉండక పోవడంతో ఆరోగ్యం క్షీణించి కొన్ని నెలల తర్వాత చనిపోయింది. మా బంధువులందరూ "అరేయ్! ఆమె కార్యక్రమానికి మంచి భోజనం (కాటేరర్స్ కి ఆర్డర్ ఇచ్చి) పెట్టించి ఆమెకు తృప్తిని కలిగించు" అని అందరూ అన్నారు. ఎంతమంది వస్తారో తెలియదు, కేటరింగ్ అంటే ఎక్కువ డబ్బులు అవుతాయి. ఏమి చేయాలో తెలియక సార్ కి ఈ విషయం చెపితే సార్ "ఆ విషయం నాకు ఒదిలెయ్! నేను చూసుకుంటాను అని చెప్పారు". 13వ రోజున కార్యక్రమంలో భోజనం తిన్న వారందరూ "ఇది ఏ హోటల్ నుండి తెప్పించారు. చాలా బాగుంది" అని చెప్పారు. సార్ మాట ఇచ్చారు అంటే ఆ మాటను నెరవేరుస్తారు.


మా అమ్మ పడే బాధను చూసి చాలా బాధ పడేవాడిని. అన్ని విషయాలు సార్, అమ్మగారితో చెప్పుకునేవాడిని. సార్ "అరేయ్ దారిలో వెళుతూ ఉంటాము, ఉన్నట్టుండి వర్షం కురుస్తుంది.....అప్పుడేమౌతుంది తడిసిపోతాము...వర్షం తగ్గిన తర్వాత మరలా మన ప్రయాణం జరుగుతుంది కదా! ఇది కూడా అంతే" అని ఓదార్చేవారు. మా అమ్మ మరణిం చాక  మైలతో ఉన్నప్పుడు సార్ ఇంట్లోకి  రానిచ్చారు. మా అమ్మ కర్మలకు సార్ ఆర్థిక, కాయిక సాయం కూడా అందించారు.

సార్ నన్ను గొలగమూడికి తెప్పించటమే కాకుండా నా బ్రతుకు తెరువు కోసం షాప్ కూడా పెట్టించారు. ఆ షాప్ ఎక్కడ పెట్టాలో స్వామి దగ్గర చీట్లు పెట్టించి దాని ప్రకారం నడిపించారు. షాప్ పెట్టటానికి డోర్ తయారుచేయించటానికి వండ్రంగిని పిలుద్దామనుకుంటే సార్ నాతో "నువ్వు చేయలేవా?" అని అడిగారు. అందుకు ప్రయత్నించి నా అంతటా నేను డోర్ తయారు చేశాను. సార్ చెప్పినట్లు చేయటం వల్ల నాకు తృప్తిగా ఉంది. అంతేగాకుండా రకరకాల పనులు చేయటం వచ్చింది.

ఈ రోజు మేము హాయిగా తృప్తిగా ఉన్నాము అంటే సార్ కృపే!

నా భార్యకి నేను ఎక్కువ మా అమ్మ దగ్గర ఉంటున్నానని, లేకపోతే సార్ దగ్గర ఏదో ఒక పని చేస్తూ ఇంట్లో ఉండనని సార్ అంటే కోపం. అందువలన సార్ ని అనవసరమైన మాటలు మాట్లాడేది. సార్ కి చెప్పి బాధ పడితే ఓర్పు గా ఉండమనేవారు. అలానే ఉన్నాను. సార్ సమాధి అయిన తర్వాత మా అత్తగారికి, నా భార్యకి సార్ సమాధి దగ్గర ఆరతులు ప్రతిరోజూ క్రమం తప్పకుండా వెళితే హాయిగా ఉంటుంది. ఎంతో వ్యతిరేకంగా ఉన్న మా వాళ్ళ మనస్సుల లో  స్వామిపై సార్ పై విశ్వాసం భక్తి చిగురిమ్పచేయటం, వారి సేవ చేయించుకొనుటకు మరల్చటం వారి దివ్య కృప కాక మరేమిటి ? కృతజ్ఞతతో స్వామి అండలో ఎప్పుడు జీవించాలని కోరుకుంటున్నాము.


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ ఎక్కిరాల భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

## సార్ లేఖలు

ఓం

గొలగమూడి

08-09-2005

పూజ్య గురు బంధువులైన శ్రీమతి లక్ష్మక్క గారికి, చిరంజీవి సాయికి శ్రీ స్వామి వారి కృప సదా ఉండాలని ప్రార్థిస్తూ పెసల సుబ్బరామయ్య వ్రాయడం.

శ్రీ మాస్టర్ గారు చెప్పిన మాటలు ఒక్కొక్కటి గుర్తొచ్చి వాటి యొక్క అర్థం ఎంత లోతుగా గొప్పగా ఉందో మనసుకు వారిపై గౌరవ భావం ఎంతగానో పెరుగుతుంది. నాకు ధ్యానం చేసే విధానం చెప్పండి అంటే దానితో నీకేం పని అన్నారు. అదేంటి సార్ అందరికీ చెబుతున్నారు కదా అంటే వాళ్లంతా గజస్నానం చేస్తారు. నీవు చేస్తావా? అన్నారు. గజస్నానం అంటే ఏనుగు స్నానం అని అది వివరించారు. ఈ విషయాన్ని భగవద్గీతలో ఒక శ్లోకము వర్ణిస్తుంది.

రాగ ద్వేష వియుక్తైస్తు విషయానింద్రియైశ్చరన్

ఆత్మ వైశ్వర్విధే శాత్మా ప్రసాదమధి గచ్ఛతి.

రాగము, ద్వేషము, అసూయ, మద మాత్సర్యంబులు ఆదిగా గల సర్వ అంతఃశత్రువులు వదిలి, ఇంద్రియములు విషయముల వెంట పరుగిడకుండా ఉన్నప్పుడు ఆత్మ జ్ఞానము కలిగి ప్రసాదము లభించును.

కనుక మనం ధ్యానం చేయటం ముఖ్యం కాదు. రాగద్వేషములు, ఇంద్రియ నిగ్రహమే మన ధ్యేయము కావాలి. రాగద్వేషములు లేక ఇంద్రియ నిగ్రహము కలిగినప్పుడు స్వతసిద్ధంగానే మనసు ధ్యానస్థమగును. మన ప్రయత్నమే ఉండదు. జరిగే నాటకాన్ని మనం సాక్షిగా చూస్తుండడమే. నాటకంలో తాదాత్మ్యం చెంది రాగ ద్వేషాల వలయములో చిక్క రాదు.


ఇంద్రియములను విషయములలో ప్రవేశపెట్టకూడదు. అట్లని కఠోరంగా శరీరము అనే బండికి కావలసిన ఇంధనము సప్లై చేయకుండా ఉంటే శరీరము సరిగా పనిచేయదు. దాని వల్ల కొన్ని కొత్త సమస్యలు వస్తాయి. అందుకే ఆధ్యాత్మిక సాధన కత్తిమీద సాధన అన్నారు. ఇంద్రియలోలత లేకుండా శరీర అవసరాలను తీరుస్తూ ఉండాలి. ఏమరుపాటు లేకుండా ఆ దివ్య పురుషుని స్మరణతో వారికి సమర్పించబడిన ప్రసాదాన్ని స్వీకరిస్తూ - ఋణానుబంధం కర్తవ్యాలు తీరుస్తుంటే గట్టెక్కుతాము.

శ్రీ స్వామివారి ఆశీస్సులు ఉండాలని ప్రార్థిస్తూ

పెసల సుబ్బరామయ్య

మనకు భగవంతుడు అనుగ్రహించిన పనిని ఎటువంటి అవగాహనతో చేస్తుంటే కర్మసుకౌశలంగా చేయసాధ్యమో , సారు ఈ లెటర్ లో ని చూపిస్తూ మీ సారు మనను అవగాహనతో తృప్తిగా సంతోషంగా చేసే ఆలోచన విధానానికి ప్రేరేపిస్తున్నారు.


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ ఎక్కిరాల భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

ఈ లెటర్ లో శ్రీ సార్ (ప్రధాన పురుషార్థమైన) ధర్మాచరణ కర్మసుకౌశలంగా చేయుటకు అవసరమైన అవగాహన ఇస్తున్నారు.

గొలగమూడి
30-05-2005

డియర్ సాయి,

ఈ రోజు ప్రపంచమంతా అంధకార బందురంగా ఎంతో దుఃఖము లో మునిగి వుంది. ఒకవైపు తాము చేసే పనులన్నీ తమకు సుఖసంతోషాలను తెచ్చిపెడతాయని వారు ఆ పనుల ద్వారా దుఃఖా న్నే తెచ్చుకుంటున్నారు. రోగాల ద్వారా, నష్టాల ద్వారా, వ్యాజ్యాల ద్వారా, దొంగతనాల ద్వారా కష్టం కలిగినప్పుడు అలాంటి నష్టం కలిగించిన వారే తమ దుఃఖానికి కారణమని మొత్తు కుంటారు. కానీ వాళ్లు చేసిన కర్మలే అందుకు కారణమని ఏ మాత్రము తలంచరుకదా. ఒక కాంట్రాక్టరు లక్షలు కోట్లు సంపాదిస్తున్నారు. ఎట్లా సంపాదిస్తున్నాడు ? కేవలం సత్యం ధర్మం తప్పి నడుచుకుని మాత్రమే. పదిమందికి ఉపయోగపడే రోడ్డు వేయమంటే ఇంజనీర్లకు లంచాలు ఇచ్చి రోడ్డు అధ్వానంగా వేస్తున్నాడు. అలా ఆర్జించిన ధనం దుఃఖము కలిగించక ఏమి చేస్తుంది?

శ్రీ స్వామివారు బోధించిన సత్యం, ధర్మం, సంపన్నత్వం, సాధారణత్వం, సద్గురు సేవ ఎంత గొప్ప పచ్చి సత్యా లో కదా. అందరూ ధర్మం తప్పి సుఖ సంతోషాలు పొందాలని చూస్తారు. కానీ ఆ వచ్చిన సుఖ సంతోషాలు చూస్తుండగానే దుఃఖాలు అవుతున్నాయి. టీచరు పాఠం చెప్పడు. విద్యార్థి చదవడు. డాక్టర్ తన వృత్తిలో నైపుణ్యము కొరకు శ్రమించి చదవడు. పేషంటు మందు సేవించకుండానే ఆరోగ్యము పొందాలని చూస్తాడు. ఎంతోమంది ఆధ్యాత్మిక పేపరు పేరుతో ధనము ఆర్జిస్తున్నారు. ఆధ్యాత్మికత గోరంత కూడా ఆ పేపర్ లో కనిపించదు. ఎవరి ధర్మం వారు త్రికరణ శుద్ధిగా ఆచరిస్తే వారికి కలిగేదంతా ఆనందమే. అలా ధర్మాచరణ చేయాలంటే ఆనందం అనేది బాహ్యంగా వస్తువుల నుండి రాదు. అది మన అంతరంగాల లోనే ఉంది. అది మనం పొందాలంటే ఇష్టం, అయిష్టం సమూలంగా పోవాలి. ఇష్టాఇష్టాలు పోవడం అంటే భగవంతుడు మనకిచ్చిన పని నూటికి నూరుపాళ్లు శ్రద్ధగా ఆచరించడం ఒక్కటే మార్గము. భగవంతుడు అనుగ్రహించిన పని చదువు- పి హెచ్ డి దానిని నీవు ఇష్టాఇష్టాలు లేకుండా అది నీ ధర్మంగా భావించి సాధిస్తే తరుగులేని ఆనందం శాంతి లభిస్తాయి.

శ్రీ స్వామి వారి ఆశీస్సులతో
పెసల సుబ్బరామయ్య

మా ఆటపాటలతో నిన్ను మెప్పించ వలనే కానీ మోక్షమని నిన్ను అడగ తగునా? అన్న రీతి జీవించుటకు మనకు భావ శుద్ధి ఎంత అవసరమో అది సాధించే మార్గం ఈ క్రింది శ్రీ సార్ లెటర్ లో చూడవచ్చు. భావశుద్ధితో (మాత్రమే) కర్మసుకౌశలం సాధ్యమని శ్రీ సార్ లెటర్ చివరి వాక్యం సూచిస్తుందని గుర్తించాలి.

ఓం

గొలగమూడి

5-10-05

పూజ్య గురు బంధువులైన శ్రీమతి లక్ష్మక్క గారికి, చిరంజీవి సాయికి శ్రీ స్వామి వారి కృప సదా ఉండాలని ప్రార్థిస్తూ పెసల సుబ్బరామయ్య వ్రాయడం.

మనకు శ్రీ స్వామి వారిచ్చిన గొప్ప భాగ్యాన్ని గుర్తించకపోవడమే మన మానసిక బాధకు కారణం. ఆ పరమ ప్రేమా మయుడు నిరంతరం మన వెంట నుండి ఎంత చక్కగా పుటం పెట్టి శుద్ధి చేస్తున్నారో అందుకు వారు ఎంత శ్రమ చెందాలో మనం హృదయపూర్వకంగా గుర్తించకపోవడమే మన అజ్ఞానం.


పరోపకారం పుణ్యం- పరపీడనం పాపం. సాయి చదువు గొప్ప పుణ్యకార్యము- అందులో నిష్ణాతులైతే ఎంత మేలొన గూడుతుందో చెప్పలేము. ఇప్పుడు ల్యాప్టాప్ అని ఒక పరికరం వచ్చింది. నేను ఎప్పుడూ చూడలేదు. దాని పని తనం చూడలేదు. అది ఒక అంగుళం మందం, 12 అంగుళాలు పొడవు, ఎనిమిది అంగుళాలు వెడల్పు ఉంటుంది. ఒక పుస్తకం లాగా ఉంటుంది. దానిమీద ఇక్కడ మనం ఒక లెటరు టైపు చేస్తే అమెరికాలో ఉండే అలాంటి పరికరంపై ప్రింటింగ్ అవుతుంది. పోస్టులో లెటర్ పోయి రావాలంటే( అమెరికాకు) కనీసం 20 రోజులైనా పడుతుంది. ఇది ఒక గంటలో అమెరికా నుండి రిప్లై తెప్పిస్తుంది. ఇది పరోపకారము కాదా? బొచ్చలో పది పైసలు వేస్తే నా పరోపకారం. కనుక సాయి చేసే పనే పరోపకారమైన పని.

దేవ ద్విజ గురు పూజనం, శౌచమార్జవం అన్నారు. పుణ్యకార్యాలలో పూజ మాత్రమే కాదు సత్సంగం కూడా పుణ్యమే. మనం మన కోసమే సత్సంగం చేస్తున్నా దాని ఫలితం గ్రామమే కాదు ఎంత దూరం అంటే అంత దూరం పోతుంది. సాయి కృప అని కలిచేడు మందిర సావనీరు అది. అంతేగాని నాకు ఆరోగ్యం సరిగా లేదు. దుఃఖంగా ఉందని మనసు పాడు చేసుకోకూడదు

శ్రీ స్వామి వారి ఆశీస్సులతో

పె. సు

మనం చేసే పనిని భగవంతుడు స్వీకరిమ్చుటమే కర్మసుకౌశలము అయితే ఆయన స్వీకరించాడు అని మనం అనుకుంటాము కాని అలా స్వీకరించటానికి తీసుకోవలసిన ముఖ్య జాగ్రత్తలు సార్ ఈ లెటర్స్ లో తెలుపుతున్నారు.





గొలగమూడి
26-07-2000

పూజ్య గురుబంధువు లక్ష్మక్క గారికి పె.సుబ్బరామయ్య నమస్కారములు, నిన్న "నీ ఆలోచనలన్నీ నీ అహంకారమే" అన్నారు. ఈరోజు మరొక మహామంత్రం బోధించారు. "నీవు మనుషుల్లోకి పోయి వచ్చావు, నీవు పోసే వావ (సేవ) వద్దుపో అంటున్నాయ్య".

మనుషుల్లోకి పోవడమంటే - ఎవరిని గురించి ఏ ఆలోచన వచ్చినా (మంచిగానీ చెడుగానీ) నేను మనుషుల్లోకి పోయినట్లే గదా.

నా సేవ శ్రీ స్వామి వారు అంగీకరించాలంటే నేనూ ఈ పాడుమనసును ఎంత జాగ్రత్తగా వళ్ళు దగ్గర పెట్టుకొని పరిశుద్ధంగా ఉంచుకోవాలో గదా అని భయమేస్తుంది. నా మనసును పరిశుద్ధంగా ఉండేటట్లు ఉంచుకునే టట్లు నాకు సహాయము చేయమని ఆ మహనీయుని పాదపద్మముల కడ కన్నీటితో ప్రార్థిస్తున్నాను.

పూజ్య శ్రీ మాస్టారు గారు నీవు అనుక్షణమూ మృత్యువుకు దగ్గరవుతున్నావు. మృత్యువు నిన్ను అనుక్షణమూ మింగుతుంది. కప్పను పాము మింగినట్లు. ఏ క్షణాన మింగుడు పూర్తవుతుందో తెలియదు జాగ్రత్త.

ఇచ్చిన సదవకాశం సద్వినియోగ పరచుకో లేకుంటే బూడిదై రాలిపోతావు అని ఆదేశిస్తున్నారు. వారి అమృత మయమైన సలహాలు నిరంతరం ఈ మట్టి బుర్రకు గుర్తుండేటట్లు చేయమని వారిని కన్నీటితో ప్రార్థిస్తున్నారు. ఈలాంటి మాటలు మీలాంటి వారితో చెప్పుకుంటే నాకు ఉపశాంతి, ఆనందంగా ఉంటుంది.


నమస్తే
పె.సుబ్బరామయ్య.

గొలగమూడి
12-01-2002

నమస్కారములు

What do you mean by Negligence of duty? Bleady idiot, fool అని శ్రీ స్వామి వారు చెపితే సాయి ఏ పని చేయడానికంగీకరిస్తావో క్షుణ్ణంగా చేయ్ లేకుంటే అంగీకరించవద్దు అన్నారు. ఒకసారి గృహస్థుగా ఉంటామని అగ్ని సాక్షిగా ప్రమాణంచేసి అంగీకరించాము గదా. ఆవిధంగా భగవంతుడే మన అర్హతను గూర్చి బాగా యోచించి చేయించాడు. గృహస్థులంగా మనం త్వమేవ మాతాచ పితాత్వమేవ అనే శ్లోకాన్ని నూటికి నూరు పాళ్ళు ఆచరిస్తుంటే (మాష్టారిలాగ) సాయి ఒకే తూరి మనకు double promotion ఇస్తారు. అది మరచి మనం ఆశతో ఒకేసారి నిర్గుణ నిరాకార సాధనకు అంకితమవ్వాలంటే బాకీ అలాగే ఉంటుంది. నిర్గుణ నిరాకార స్థితి మనకు వస్తే మనం ఉండడం ఉండలేకపోవడం ఉండదు. ఎక్కడ ఏమి చేస్తున్నా మనకు తెలియకుండా మనసు అంతర్ముఖం అయి బయటికి రాదు. అప్పుడు మనం చేసేదేముంది. అలా ఉండిపోవడమే. అది వారి కృపమీద ఆధారపడుతుంది. ఈ లోగా మనపని క్షుణ్ణంగా చేసి వారిని మెప్పించడమే.


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ ఎక్కిరాల భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి


గొలగమూడి
24-04-1997

Dear Rajakumar! శ్రీ స్వామి వారి ఆశీస్సులు సదా నీకుండాలని ప్రార్థిస్తూ పె.సుబ్బరామయ్య వ్రాయడం. నీ లెటరు చేరింది. శుభం, చక్కగా ఉద్యోగం చేస్తూ అది భగవంతుని సేవగా భావించి పనిచెయ్యి.

అహం వైశ్వానరో భూత్వా - అనే శ్లోకంలో (భగవద్గీత) ప్రాణులందలి ఆకలిని నేనై వాడు భుజించు నాలుగు రకముల ఆహారమును జీర్ణము చేయుచున్నాము అని చెపుతారు. గనుక మనం సంపాదించేది ఎందుకు ఆకలిని తృప్తి చేయుటకు, అంటే ఆ పరమాత్మను సేవించుటకని అర్థము. గనుక మనం చేసే ప్రతి పనీ ఆకలి కొరకే. గనుక పరమాత్మ సేవయే అవుతుంది. మన భావం ప్రధానమన్నమాట. "కష్టపడి పనిచెయ్యి, దేవుని నామ ముచ్చరించు" ఇది శ్రీ సాయినాధుని ఆజ్ఞ. నిత్యం హృదయ పూర్వక పూజ, పారాయణ చేసుకొంటూ సిటీలో అడ్డ తిరుగుళ్ళు మానివేస్తే బోలెడుకాలం కలిసివస్తుంది. వీలున్నప్పుడంతా చార్మినార్ ఏరియాలోని గౌలిపురా గాంధీ బొమ్మ దగ్గర బోరింగ్ మెకానిక్ శ్రావణకుమార్ గారి ఇంటిలోని శ్రీ శ్రీ నాంపల్లి బాబాగారి సన్నిధిలో సాధ్యమైనంత సేపు గడుపు హాలిడే రోజు అన్నీ ప్రోగ్రాములు మానుకొని శ్రీ శ్రీ నాంపల్లి బాబాగారి సన్నిధి వదలకుండా కూర్చొవడం అలవాటు చేసుకో. సాయినాధుడు నిన్ను కరుణించి హైదరాబాదు పంపారు. శ్రీ నాంపల్లి బాబా వంటి మహనీయుని సన్నిధి అందరికీ లభించదు. ఆ సన్నిధిని సద్వినియోగం చేసుకో. "నిప్పు దగ్గర కూర్చొని నా గుడ్డలతడి ఆరబెట్టుమని ప్రార్థించనక్కర లేకుండానే తడి ఆరిపోతుంది. అట్లాగే మహనీయుల ప్రత్యక్షసాన్నిధ్యంలో కూర్చున్న మాత్రాన మన సాధనతో నిర్మూలించుకొలేని దుష్టసంస్కారాలు వాటంతట అవే కడిగి వేయబడతాయి అని పూజ్యశ్రీ భరద్వాజ మాష్టారుగారు చెప్పారు. అందుకే నన్ను శ్రీ వెంకయ్య స్వామి వారి సన్నిధి వదిలి పెట్టవద్దని పదే పదే చెప్పారు, గనుక నీవు ప్రస్తుతం శ్రీ నాంపల్లి బాబా గారిని వదిలిపెట్టవద్దు. వీలుంటే ఆ ప్రాంతంలో రూము తీసుకొని వుంటే నిత్యం వారి సన్నిధి లభిస్తుంది.

ప్రకృతి ప్రకాశ్, ప్రకృతి వైద్యశాల, బేగంపేట, హైదరాబాద్
హైదరాబాద్ లో నీవుండే ఏరియాలో ప్రకృతి వైద్యశాల.

శ్రీ స్వామివారి భక్తులకొరకు వెతకవద్దు, వారికై వారే పరిచయమవుతారు, శ్రీ నాంపల్లి బాబాగారే నీకు సర్వస్వం అనుకో.






మాష్టరు గారు 1979 లో చెప్పిన మాటలు 16-04-97 సాయిబాబా పత్రికలో వేశారు. అది చదువుకో, నీకు సాయిబాబా పత్రిక రాకుంటే కష్టములోనైనా సంవత్సర చందా కట్టి సాయిబాబా పత్రిక తెప్పించుకో. అన్ని పత్రికలు దాచిపెట్టు. అవి వెలకట్టలేని ఆణిముత్యాలు. మాష్టరుగారి చరిత్ర రిలీజ్ అయింది హైదరాబాద్‌కు కూడా వస్తాయి.

చింతా లక్ష్మీనారాయణ, 5-1/10, 6 New Maruthi Nagar, Kothapet, Hyderabad - 500 035. వీరు మన దమ్మపేట శ్రీ రామశాస్త్రి, లక్ష్మక్క గారి బంధువు. వీరిని కలుసుకో. నీవు ఎక్కడున్నా నిత్యం ఒక 1/2 గంట పిల్లలతో నైనా సత్సంగం చేస్తుండు. Rolling Stone Gains Nothing. తిరుగలికి ఏమీ అంటుకోదు అని సామెత ఉంది. తిరిగినందున ప్రయోజనం లేదు. లోకం నుండి పకడ్బందీగా బయటపడి మన డ్యూటీ, పూజ, పారాయణ, సత్సంగం. శ్రీ నాంపల్లి బాబాగారి సన్నిధితో నీకాలం సద్వినియోగం చేసుకో, మనం మన శ్వాసలు ఆగిపోయాక ఏమీ చేయలేము. ఆగక ముందే ఏమైనా చేయగలిగింది. లెటర్ వ్రాస్తుండు. నీ సందేహములకు జవాబు వ్రాస్తుంటాను. ప్రతి జాబులో అడగను వ్రాయి.

ఆశీస్సులతో

పె.సుబ్బరామయ్య.

Deara Raja,

భోజనం చేయబోతూ కాకబలికి సమర్పించే విషయంలో మనం ఒక ముద్దతీసి బయట పెట్టే పద్ధతిలో మన భావన ఎలా ఉండాలి అనే విషయం - "మహాత్ముల ముద్దు బిడ్డడు" గ్రంధంలో 147 వ పేజీ, పై నుండి 19 వ లైను, క్రిందనుండి 9 వ లైను.


భోజనం ప్రతిముద్ద నివేదనలో తీసుకోవడం నివేదన వివరంగా మనస్ఫూర్తిగా పెట్టాలి, యాంత్రికంగా కాకుండా -

ఇందులోని ప్రతి పదమూ చాలా విశాలమైన అర్థంతో కూడుకున్నదే - నివేదన అంటే అన్ని జీవులలోని భగవంతునికి ముందు నివేదించాలి. ఆ నివేదన వివరంగా ఉండాలి. ప్రతిరోజు ఒకే రకంగా కాకుండా రోజుకొకటి తీసుకొని స్మరించడం - ఒక రోజు బియ్యం గింజ రావాలంటే ఎన్ని జీవుల కృషి ఉంది అన్నీ వరుసగా స్మరించు. 2వ రోజు ఒక్క కూరగాయ రావాలంటే 3వ రోజు ఒక్క బొట్టు పాలూ మజ్జిగ రావాలంటే 4వ రోజు ఒక్కబొట్టు చమురు రావాలంటే 5వ రోజు వంట చెరకు 6వ రోజు వంట పాత్రలు 7వ రోజు వంట చేయుటకు సహకరించు మనుషులు ఇతర జీవులు తిరిగి ఇదే క్రమంలో స్మరించు. ఆయా జీవుల రూపంలో ఉన్న పరమాత్మకు కృతజ్ఞతలు తెల్పడం.

అలా ఎందుకు చేయాలి ? భగవంతుని కృప పొందుట కొరకు చేయాలి. మనం చేసే అష్టోత్తరాలు, సహస్రనామాలు రుద్రాలు అందలి నమకచమకాలు, మంత్రపుష్పాలు, సాయిహారతులు, అన్నీ భగవంతుని స్మరించేందుకే వీటన్నింటి లక్ష్యం ఒక్కటే అన్నింటిలో ఒకే పరమాత్మ ఉన్నాడు అని మరలా మరలా గుర్తుచేస్తుంటేనైనా నీవు నేను అనే బేధ భావమనబడు అడ్డుగోడకూలి అంతటా ఉన్న పరమాత్మ భావమైన కల్గుతుందని తద్వారా రాగద్వేషాలు నశిస్తాయని ఎంతో లోచూపు గల మహనీయులు మార్పుకోరే మన మనస్సుకు నచ్చేటట్లు అష్టోత్తరాలని, సహస్రనామాలని మంత్ర పుష్పాలని, రుద్రమని హారతులని ఏర్పాటు చేశారు. అర్థం తెలియకుండా ఎందుకు చేస్తున్నామో తెలియకుండా యాంత్రికంగా చేస్తే ఫలితం స్వల్పం అందుకే సాయి విష్ణుసహస్రనామాన్ని అర్థముతో స్మరించమన్నారు.

పె.సుబ్బరామయ్య.


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ ఎక్కిరాల భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

| | | |
|---|---|---|
| 1 | అవధూత లీల – (భగవాన్ శ్రీ వెంకయ్యస్వామి వారి జీవిత చరిత్ర) | 40 రూ॥ |
| 2 | అవధూత లీల (ఇంగ్లీషు) Avadhuta Leela in English | 30 రూ॥ |
| 3 | అవధూత లీల (తమిళం) Avadhuta Leela in Tamil | 50 రూ॥ |
| 4 | అవధూత బోధామృతం - శ్రీ స్వామివారి బోధలు | 15 రూ॥ |
| 5 | శ్రీ స్వామి సన్నిధి – శ్రీ స్వామి వారితో వారి సేవకుల అనుభవాలు | 15 రూ॥ |
| 6 | భగవాన్ శ్రీ వెంకయ్యస్వామి (ఇంగ్లీషు, చిన్నది) Bhagavan Sri Venkayya Swami(small) | 5 రూ॥ |
| 7 | శ్రీ వెంకయ్యస్వామి (తమిళం, చిన్నది) Sri Venkayya Swami in Tamil (Small Book) | 5 రూ॥ |
| 8 | గురుస్తుతి | 7 రూ॥ |
| 9 | చూచి నేర్చుకో | 8 రూ॥ |
| 10 | శ్రీ మాస్టారుగారి బోధామృతం (నాకు తెలిసిన మాస్టారు(1,2భాగములు)-శ్రీ మాస్టారి మంచిమాట) | 40 రూ॥ |
| 11 | శ్రీ ధునివాలాదాదా చరిత్ర | 15 రూ॥ |
| 12 | శ్రీ శివనేశన్ స్వామీజీ దివ్యచరితము | 12 రూ॥ |
| 13 | శ్రీ బూర్లె రంగన్నబాబుగారి దివ్యచరితము | 8 రూ॥ |
| 14 | శ్రీమాధవదాసుగారి దివ్యచరిత్ర | 4 రూ॥ |
| 15 | శ్రీ పూండి స్వామి వారి దివ్యచరిత్ర | 15 రూ॥ |
| 16 | శ్రీ యంత్ర దర్గాస్వామి వారి దివ్యచరిత్ర | 5 రూ॥ |
| 17 | శ్రీ నరోపా గారి జీవిత చరిత్ర | 2 రూ॥ |
| 18 | వార్తాలాపము | 150 రూ॥ |
| 19 | దైవం మానుష రూపేణ (దర్గాస్వామి చరిత్ర) | 30 రూ॥ |
| 20 | శ్రీ చాంవల్లిబాబా గారి దివ్యలీలలు | 7 రూ॥ |
| 21 | శ్రీ వెంకయ్యస్వామి ఆరతులు | 5 రూ॥ |
| 22. | శ్రీ శ్రీ శ్రీ నల్ల మస్తాన్‌బాబా గారి దివ్యలీలలు | 4 రూ॥ |

## 1 రూపాయి పుస్తకములు

1. శ్రీ వెంకయ్యస్వామి పూజ
2. శ్రీ స్వామివారి భజన పాటలు
3. నమ్మలేని నిజ సత్యాలు
4. నమ్మినవారికి సొమ్ము - నమ్మకుంటే దుమ్ము
5. స్మృతిమాత్ర ప్రసన్నాయ నమః
6. స్మృతి రహిత ప్రసన్నాయ నమః
7. సర్వ సమర్థుడు
8. వెన్నెలపూలు – శ్రీ వెంకయ్యస్వామి దివ్యత్వం
9. దివ్యలీలలు
10. బోధ యజ్ఞాయనమః
11. ధర్మమూర్తి
12. పిలిచిన పలికే దైవం
13. శ్రీ స్వామికృప
14. మౌనబోధ
15. వాళ్ళు వుండేదాన్ని బట్టే కదయ్యా మనసుండేది
16. స్వామి అనుగ్రహము
17. మాస్టరుగారి సత్సంగము
18. అమృత వాక్కులు
19. మృత్యువుపై భువన విజయము
20. శ్రీ భరద్వాజగారితో భక్తుల అనుభవాలు
21. శుద్ధ చైతన్యమే తానైన పూజ్య శ్రీ భరద్వాజ మాస్టారు గారు
22. శ్రీ మాస్టరు చూపిన సాయి మార్గం
23. శ్రీ దర్గాస్వామి వారి చరిత్ర – 2వ భాగము
24. శివుని ఆజ్ఞ
25. శ్రీ మాయి అమ్మ
26. శ్రీ కృష్ణయ్య స్వామి దివ్య చరిత్ర